:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో :: (01.04.2021) ::

01. పల్లవి : సాధించెనే ఓ మనసా .... । ॥ సాధించెనే ॥

02. అనుపల్లవి : బోధించిన సన్మార్గ వచనముల ।
బొంకు జేసి తా బట్టినపట్టు ॥ ॥ సాధించెనే ॥

03. చరణం : దేవకి వసుదేవుల నేగించినటు ॥ ॥ సాధించెనే ॥

04. చరణం : రంగేశుడు సద్గంగా జనకుడు సంగీత సంప్రదాయకుడు ॥ ॥ సాధించెనే ॥
గోపీజన మనోరథ మొసంగ లేకనే గేలియు జేసేవాడు ॥ ॥ సాధించెనే ॥

05. చరణం : వనితల సదా సొక్క జేయుచును మ్రొక్క జేసె పరమాప్తుడదియుగాక ।
యశోద తనయుడంచు ముదంబునను ముద్దు బెట్ట నవ్వుచుండు హరి ॥
॥ సాధించెనే ॥

06. చరణం : పరమ భక్తవత్సలుడు సుగుణ పారావారుండాజన్మ మనఘుడీ ।
కలిబాధల దీర్చువాడనుచు నే హృదంబుజమున జూచుచుండగ ॥
॥ సాధించెనే ॥

07. చరణం : హరే రామచంద్ర రఘుకులేశ మృదు సుభాష శేష శయన ।
పరనారీ సోదరాజవిరాజ తురగరాజ రాజనుత నిరామయాపఘన ।
సరసీరుహ దళాక్ష యనుచు వేడుకొన్న నన్ను తా బ్రోవకను ॥
॥ సాధించెనే ॥

08. చరణం : శ్రీ వేంకటేశ సుప్రకాశ సర్వోన్నత సజ్జన మానస నికేతన ।
కనకాంబరధర లసన్మకుట కుండల విరాజిత హరే యనుచు ।
నే పొగడగా త్యాగరాజ గేయుడు మానవేంద్రుడైన రామచంద్రుడు ॥
॥ సాధించెనే ॥

09. అనుబంధం : సమయానికి తగు మాటలాడెనే । సద్భక్తుల నడత లిట్లనెనే ।
అమరికగా నాపూజ గొనెనే । అలుగ వద్దనెనే ।
విముఖులతో జేర బోకుమనెనే । వెతగల్గితె తాళుకొమ్మనెనే ।
దమశమాది సుఖదాయకుడగు । శ్రీ త్యాగరాజ నుతుడు చెంతరాకనే ॥
॥ సాధించెనే ॥

- - -